



# INB TIMES

తెలుగు దినపత్రిక

Telugu Daily News Paper








ప్రచురణ: , తెలంగాణ సంపుటి : 03 సంచిక : 274 ఎడిటర్ : జి.రాజేష్ శనివారం 22 నవంబర్ 2025 పేజీలు : 6 వెల రూ. 4.00


# కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు

- యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై ఆరా
- మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి
- అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు
- మత్స్యకారులకు బాబు శుభాకాంక్షలు

అమరావతి,నవంబర్21

సంజీవని ప్రాజెక్టును జనవరి నుంచి చిత్తూరు జిల్లా వ్యాప్తంగా ప్రారంభించనున్నారు. ఆ తర్వాత రాష్ట్రవ్యాప్తంగా అమలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ మేరకు వైద్యారోగ్య శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. కుప్పంలో సంజీవని ప్రాజెక్టు అమలు, యూనివర్సల్ హెల్త్ స్కీమ్‌పై చర్చించారు. తొలివిడతలో చేపట్టనున్న ఆదోని, మదనపల్లి, మార్కాపురం, పులివెందుల మెడికల్ కాలేజీల నిర్మాణంపై కూడా చర్చించారు. విద్యార్థులు, ప్రజలు, సామాజిక ప్రయోజనం కోసం వీటిని ప్రభుత్వం పీపీపీ ప్రాతిపదికన నిర్మిస్తోంది. దీంతో బోధనాసుపత్రులు వేగంగా అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందన్నారు. ఇదిలావుంటే ప్రపంచ మత్స్య దినోత్సవం సందర్భంగా మత్స్యకార సోదరులకు, ఆక్వా రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబు శు భాకాంక్షలు తెలిపారు.



సుదీర్ఘ సముద్ర తీరం, డెల్టా ప్రాంతం, సరస్సులు, రిజర్వాయర్లు మనల్ని బ్లూ ఎకానమీలో దేశంలోనే ముందు నిలిపాయని గుర్తుచేశారు. రాష్ట్ర జీఎస్డీపీలోనూ మత్స్య రంగానిదే అగ్ర వాటా అని పేర్కొన్నారు దీనికి మరింత మద్దతిచ్చేలా మత్స్యకారులకు, ఆక్వారైతులకు ప్రోత్సాహకాలు ఇస్తున్నామని వెల్లడించారు. వేట నిషేధ సమయంలో 'మత్స్యకారుల సేవలో' పథకం కింద ఒక్కొక్కరికి రూ.20 వేలు ఆర్థిక సాయంగా ఇచ్చినట్లు తెలిపారు. గంగపుత్రులు కోరుకున్నట్టుగా 217 జీవో రద్దు చేసి సొసైటీలకే హక్కు కల్పించినట్లు వివరించారు. ఆక్వా రంగాన్ని ఆంధ్రప్రదేశ్‌కు ఆశాకిరణంలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తామని పేర్కొన్నారు. మరోవైపు టిడ్కో, గృహనిర్మాణ శాఖపై ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మూడేళ్లలో 17 లక్షల ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని లక్ష్యంగా నిర్ణయించినట్టు స్పష్టం చేశారు. ప్రతి 3 నెలలకోసారి సామూహిక గృహప్రవేశాలు చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వచ్చే ఉగాది నాటికి 5 లక్షల మంది లబ్ధిదారులకు ఇళ్ల తాళాలు అప్పగించాలన్నారు. లబ్ధిదారుల సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని తేల్చిచెప్పారు. గత ప్రభుత్వ కక్షసాధింపుతో నిలిపివేసిన ఎన్టీఆర్ రూరల్ హౌసింగ్ బిల్లులు వచ్చేలా కేంద్రంతో సంప్రదించాలని సీఎం సూచించారు.




## మూడేళ్లు.. 3 వేల 'పార్టీలు'

- 'డ్రగ్స్' సరఫరా కేసులో మరో కోణం
- కీలక సూత్రధారి వైసీపీ విద్యార్థి విభాగ నేత కొండారెడ్డి
- లోహిత్ యాదవ్ విచారణలో వెలుగులోకి విషయాలు

విజయవాడ, నవంబరు 21

మూడేళ్లు.. ఏకంగా మూడు వేల పార్టీలు. పుట్టినరోజు, ఎంగేజ్‌మెంట్, ప్రీవెడ్డింగ్.. ఇలా ప్రతి ఈవెంట్‌లోను డ్రగ్స్ మత్తు కిక్కెక్కించింది. బెంగళూరు నుంచి వచ్చిన ఆ 'డ్రగ్స్' యువతను తప్పుదారి పట్టించింది. విశాఖపట్నం కేంద్రంగా సాగిన ఈ మత్తు వ్యవహారాలు విజయవాడలో బయటపడుతున్నాయి. మూడేళ్ల కాలంలో దాదాపు 3 వేల పార్టీల్లో మత్తు పదార్థాలను వినియోగించారు. విశాఖపట్నానికి చెందిన మత్తు ప్రేమికులు అర్జాల శ్రీవాత్సవ్, హవీల డిలైట్ గత ఆగస్టులో ఎండీఎంఏ, ఎల్ఎస్డీ మాదకద్రవ్యాలను ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో తీసుకెళ్తూ విజయవాడలోని మహానాడు కూడలి వద్ద ఈగల్, టాస్క్‌ఫోర్స్ బృందాలకు పట్టుబడిన విష యం తెలిసిందే. ఈ కేసులో తీగ లాగితే బెంగళూరులో డొంక కదిలింది. ఈ లింకులన్నీ వైజాగ్ వరకు వ్యాపించి ఉన్నాయి. సుదీర్ఘంగా సాగుతున్న దర్యాప్తులో వైజాగ్ పోలీసులకు చిక్కి రిమాండ్ ఖైదీగా ఉన్న వైసీపీ విద్యార్థి విభాగ నేత కొండారెడ్డి లీలలు బయటకు వచ్చాయి. వైజాగ్ మత్తు ప్రేమికుల కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న జోగా లోహిత్ యాదవ్ పోలీసులకు కీలక

➤ మిగతా 2వ పేజిలో..

## ఎపి టెన్త్ పరీక్షల తేదీలు విడుదల

**మార్చి 16వ నుంచి ఏప్రిల్ 1వ వరకు షెడ్యూల్**



అమరావతి,నవంబర్21

ఆంధ్రప్రదేశ్ పదోతరగతి పరీక్షల షెడ్యూల్ విడుదలయ్యింది. ఈమేరకు రాష్ట్ర ఎస్ఎస్‌సీ బోర్డు వివరాలను వెల్లడించింది. 2026 మార్చి 16వ తేదీ నుంచి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఏపీ టెన్త్ ఎగ్జామ్స్ జరుగనున్నాయి. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు పరీక్షలు జరుగుతాయని ప్రకటించింది. 16న ఫస్ట్ లాంగ్వేజ్, 18న సెకెండ్ లాంగ్వేజ్, 20న ఇంగ్లీష్, 23న మ్యాథ్స్, 25న భౌతికశాస్త్రం, 28న జీవశాస్త్రం, 30న సాంఘిక శాస్త్రం, 31న ఫస్ట్ లాంగ్వేజ్ (పేపర్2), ఏప్రిల్ 1న సెకెండ్ లాంగ్వేజ్ పేపర్2 పరీక్షలు జరుగుతాయని అధికారులు ప్రకటించారు. ఈ మేరకు ఏపీ ఎస్ఎస్‌సీ బోర్డు అధికారులు ఇవాళ(శుక్రవారం) ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పలు సూచనలు చేశారు అధికారులు.

## జగన్ ఆర్థిక దోపిడీకారు

**వేలకోట్లు దోచిన ఘనుడు**

**మండిపడ్ మాజీమంత్రి దేవినేని**

అమరావతి,నవంబర్21

వేల కోట్లు దోచేసి సాక్షి, భారతి సిమెంట్స్‌లో జగన్ రెడ్డి పెట్టుబడులు పెట్టారని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు ఆరోపించారు. ప్రజల ఆస్తులు, ప్రభుత్వ భూములు దోచుకొని ఆర్థిక ఉగ్రవాదానికి జగన్ రెడ్డి పాల్పడ్డారంటూ మండిపడ్డారు. గతంలో తండ్రి వైఎస్సార్ అధికారాన్ని అడ్డంపెట్టుకొని జగన్ రూ. 43 వేల కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. ఈ మేరకు మాజీ సీఎం జగన్‌పై మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు మరోసారి

➤ మిగతా 2వ పేజిలో..

## కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

- ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలి
- లేదంటే రాష్ట్రం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం
- సిఎం చంద్రబాబుకు జగన్ లేఖ



అమరావతి,నవంబర్21 కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

➤ మిగతా 2వ పేజిలో..

## ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**

**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

2

## హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

- ఆయుధాగారాలుగా ఆస్పత్రుల ఎంపిక
- ఎన్ఐఏ దర్యాప్తులో వెల్లడవుతున్న కుట్రలు

న్యూఢిల్లీ,నవంబర్21

ఢిల్లీ పేలుడు ఘటనపై అధికారులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. దర్యాప్తులో భాగంగా అరెస్టయిన టెర్రర్ వైద్యులను విచారిస్తున్నారు. ఈ విచారణలో వైట్ కాలర్ టెర్రర్ మాడ్యూల్ కుట్రలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయి. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో ఢిల్లీలోని రద్దీ ప్రదేశాల్లో దాడులకు కుట్ర పన్నినట్లు తేలిన విషయం తెలిసిందే. తాజాగా మరో విషయం వెలుగులోకి వచ్చింది. హమాస్ తరహాలోనే ఆయుధాలను దాచేందుకు ఈ వైట్ కాలర్ ఉగ్ర ముఠా ఆసుపత్రులను ఎంచుకున్నట్లు తేలింది. ఇజ్రాయెల్‌తో యుద్ధం సమయంలో గాజాలోని పలు ఆసుపత్రుల కింద హమాస్ స్థావరాలు బయటపడిన సంగతి తెలిసిందే. పెద్ద ఎత్తున పేలుడు పదర్థాలు, ఆయుధాలను ఆసుపత్రుల కింద డంప్ చేసినట్లుగా ఐడీఎఫ్ గుర్తించింది. అదే తరహాలో జమ్ము ఆసుపత్రుల కింద ఆయుధ డంప్‌ను ఏర్పాటు చేసేందుకు వైట్ కాలర్ టెర్రర్ కుట్ర పన్నినట్లు అధికారులు

➤ మిగతా 2వ పేజిలో..

## దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

**ప్రదర్శన సమయశంలో కుప్పకూలిన తేజస్**



న్యూఢిల్లీ,నవంబర్21 దుబాయ్‌లో జరుగుతున్న ఎయిర్ షోలో ప్రమాదం చోటు చేసుకుంది. భారత్‌కు చెందిన తేజస్ యుద్ధ విమానం కూలిపోయింది. ఎయిర్

➤ మిగతా 2వ పేజిలో..

## ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

- మరింతగా క్షీణించినట్లు గుర్తింపు
- స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధింపు
- ప్రజలను హెచ్చరించిన అధికారులు

న్యూఢిల్లీ,నవంబర్21

ఢిల్లీలో వాయు కాలుష్యం ప్రమాదకర స్థాయిలకు చేరుకుంది. పలు ప్రాంతాల్లో పరిస్థితి అత్యంత దారుణంగా తయారైంది. గత నెల ఢిల్లీ - ఎన్‌సీఆర్ ప్రాంతాల్లోని 80 శాతం ఇళ్లలో విషపు గాలి కారణంగా కనీసం ఒక సభ్యుడు అనారోగ్యానికి గురైనట్లు సర్వేలు చెబుతున్నాయి. గాలి కాలుష్యం కారణంగా ప్రజల ఆయుర్దాయంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఎన్ని చర్యలు తీసుకుంటున్నా కూడా పూర్తి స్థాయిలో ప్రజలకు రక్షణ లభించటం లేదు. మాస్కులు, ఎయిర్ ప్యూరిఫైయర్లు కొంత మేరకు మాత్రమే రక్షణ ఇస్తాయని, కాలుష్యాన్ని

➤ మిగతా 2వ పేజిలో..

# స్పోర్ట్స్ విజేతలతకు సిఎం రేవంత్ అభినందనలు



హైదరాబాద్,నవంబర్21 4వ ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో ఓవరాల్ ఛాంపియన్ షిప్ ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఇఎంఆర్ఎస్ నేషనల్ స్పోర్ట్స్ మీట్-2025లో రికార్డ్-బ్రేకింగ్ మెడల్స్ సాధించిన తెలంగాణ అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్ ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాలకంటే అత్యధికంగా 230 పతకాలను తెలంగాణ సాధించింది. నవంబర్ 15న ఒడిశాలో జరిగినఈ పోటీల్లో తెలంగాణలోని 23 సంస్థలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు.. దేశవ్యాప్తంగా ఈ జాతీయ క్రీడా పోటీల్లో 22 రాష్ట్రాలలోని 499 సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు పాల్గొన్నారు. మొత్తం 22 ఈవెంట్లలో పోటీలు నిర్వహించగా ఇందులో వ్యక్తిగత ఈవెంట్లు - 15, జట్టు ఈవెంట్లు 07, తెలంగాణ తరపున ఈ జాతీయ ఈవెంట్‌లో 23 పాఠశాలలకు చెందిన 580 మంది విద్యార్థులు పాల్గొన్నారు. వ్యక్తిగత, జట్టు ఈవెంట్లలో అత్యుత్తమ ప్రదర్శనను తెలంగాణ విద్యార్థులు ప్రదర్శించారు.మొత్తం 714 పాయింట్లతో అద్భుతమైన ఛాంపియన్‌షిప్‌ను తెలంగాణ కైవసం చేసుకున్నది .

# ఎన్‌కౌంటర్లపై మావోల ఆగ్రహం

**23న భారత్ బంద్‌కు పిలుపు**

**అధికార ప్రతినిధి అభయ్ పేరిట లేఖ విడుదల**

రాయపూర్,నవంబర్21 మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, ఆ పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు పలువురిని పోలీసులు క్రూరంగా హత్య చేసి ఎన్‌కౌంటర్‌గా చిత్రీకరించారంటూ మావోయిస్టు పార్టీ ఆరోపించింది. అందుకు నిరసనగా నవంబర్ 23వ తేదీన భారత్ బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ మేరకు మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి అభయ్ పేరిట శు క్రవారం లేఖ విడుదల చేసింది. పోలీసుల క్రూర హత్యకు నిరసనగా దేశవ్యాప్తంగా బంద్‌కు పిలుపు ఇచ్చినట్లు వివరించింది.నవంబర్ 18వ తేదీ ఉదయం అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం అటవీ ప్రాంతం సమీపంలో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మా, ఆయన భార్య రాజేతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందారు. వారి మృతదేహాలకు రంప చోడవరం ఏరియా ఆసుపత్రిలో పోస్ట్‌మార్టం నిర్వహించి.. ఛత్తీస్‌గఢ్ సుక్మా జిల్లాలోని పువ్వర్తి గ్రామానికి తరలించారు. ఈ మృతదేహాలకు హిడ్మా కుటుంబ సభ్యులు అంత్యక్రియలు నిర్వహించారు. ఏడాది మేలో ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో 28 మంది మావోయిస్టులు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌లో పార్టీ అగ్రనేత సంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మరణించారు. ఈ ఎన్‌కౌంటర్‌ను నిరసిస్తూ.. జూన్ 10వ తేదీన భారత్ బంద్‌కు మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. తాజాగా ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో హిడ్మాతోపాటు పలువురు మావోయిస్టులు మృతి చెందడంతో.. నవంబర్ 23వ తేదీ ఆదివారం భారత్ బంద్‌కు పార్టీ పిలుపునిచ్చింది. 2026, మార్చి నెలాఖారు నాటికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామని కేంద్రం ప్రకటించింది. మావోయిస్టులు లొంగిపోయి.. జన జీవన స్రవంతిలో కలిసి దేశాభివృద్ధికి పాటుపడాలని కేంద్రం పిలుపునిచ్చింది. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పూర్తిగా తుడిచి పెట్టుకుపోయారు. ఛత్తీస్‌గఢ్‌లో వీరి ప్రాబల్యం అధికంగా

ఉంది. భద్రతా బలగాలతో కూంబింగ్ నిర్వహిస్తోంది. వరుస ఎన్‌కౌంటర్లతో వందలాది మంది మావోయిస్టులు మరణించారు. పలువురు మావోయిస్టులు అరెస్టయ్యారు. ఇంకొందరు ప్రభుత్వం ఎదుట లొంగిపోయారు. వరుస ఎన్‌కౌంటర్లతో మావోయిస్టు పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లింది. దేశంలో ఆ పార్టీ దాదాపుగా కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది.

# త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ

**ఏటీసీలుగా 65 ఐటీఐ కళాశాలల మార్పు**

**జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకల్లో డిప్యూటీ సీఎం**

హైదరాబాద్,నవంబర్21

65 ఐటీఐ కళాశాలలను ఏటిసిలుగా మార్చేందుకు తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క తెలిపారు. హైదరాబాద్ కూకట్‌పల్లిలోని జేఎన్టీయూ డైమండ్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథిగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క హాజరయ్యారు. విద్యార్థుల భవిష్యత్తులను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని తెలిపారు. త్వరలోనే స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీని నిర్మించనున్నట్లు పేర్కొన్నారు. చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని విద్యార్థులకు సూచించారు. జేఎన్‌టీయూ ఒక విశ్వవిద్యాలయం మాత్రమే కాదని.. ఇది దేశానికి, ముఖ్యంగా తెలంగాణకు గొప్ప ఆస్తి అని పేర్కొన్నారు. ఇంజనీర్లను తయారు చేసే శక్తివంతమైన దేశ ఇంజిన్ అని ప్రశంసించారు. విద్యార్థుల ప్రతిభ ప్రపంచానికి ఎంతో గర్వకారణమన్నారు. విద్య అనేది ఖర్చు కాదని, భవిష్యత్తును నిర్మించే పెట్టుబడని విద్యార్థులకు భట్టి విక్రమార్క సందేశం ఇచ్చారు. ఉద్యోగాలు వెతికే వారిగా కాకుండా ఉద్యోగాలు సృష్టించే వారిగా ఎదగాలని సూచించారు. మొదటి 60 ఏళ్ల కంటే, వచ్చే 60 ఏళ్లు మరింత మహోన్నతంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు.

# కృష్ణా జలాల హక్కుల పరిరక్షణలో ప్రభుత్వం వైఫల్యం

చెందిందని మాజీ సిఎం జగన్ అన్నారు. ట్రిబ్యునల్‌లో రాష్ట్ర ప్రభుత్వం గట్టిగా వాదనలు వినిపించాలని అన్నారు. రాష్ట్ర ప్రయోజనాలను సమర్థవంతంగా వినిపించాలని పేర్కొన్నారు. ఈ మేరకు సీఎం చంద్రబాబుకు మాజీ సీఎం వైఎస్ జగన్ 9 పేజీలతో కూడిన లేఖ రాశారు. పొరపాటు జరిగితే ఏపీ రైతులు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని, తెలంగాణ రాష్ట్రానికి కృష్ణా నదిలో 763 టీఎంసీలను కేటాయించేందుకు ట్రిబ్యునల్ అంగీకరిస్తే ఏపీకు తీవ్ర అన్యాయం జరుగుతుందని.. ఈ నేపథ్యంలో రాష్ట్ర రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా ప్రభుత్వం తమ వాదనలు వినిపించాలని లేఖలో జగన్ కోరారు. 'రాయలసీమ ప్రాజెక్టులపై టీడీపీ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది.. 1996లో చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడే అల్మట్టి ప్రాజెక్టు ఎత్తును 519.6 మీటర్ల నుంచి 524.25 మీటర్లకు పెంచే పనులు ప్రారంభమయ్యాయి. ఆ సమయంలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిపక్షాలు, రైతులు దీన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. ఆల్మట్టి ఎత్తు పెంపు వలన ఏపీ హక్కులకు ముప్పు ఏర్పడుతుంది. దీనిపై అప్పట్లో ఎన్ని ఆందోళనలు చేసినా చంద్రబాబు పట్టించుకోలేదు. ప్రజాభిప్రాయాన్ని రైతుల ఆందోళనలను ఖాతరు చేయలేదు. టీడీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ఆల్మట్టి ఎత్తు పెంపునకు అనుమతి ఇచ్చింది.

# దుయాయ్ ఎయిర్ షోలో ప్రమాదం

➢ మొదటి పేజి తరువాయి



షోలో భాగంగా శుక్రవారం మధ్యాహ్నం సమయంలో ప్రదర్శన జరుగుతుండగా.. విమానం ఒక్కసారిగా కూలిపోయింది. ఆ వెంటనే పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడ్డాయి. ఈ ఘటనతో అక్కడ ఒక్కసారిగా భయాందోళనకర వాతావరణం నెలకొంది. పైలట్ ప్రమాదం నుంచి బయటపడ్డాడా..? లేదా..? అన్నది స్పష్టంగా తెలియలేదు. కానీ, ప్రమాద తీవ్రతను చూస్తుంటే పైలట్ బతికే ఛాన్స్ లేదనే తెలుస్తోంది. ఇందుకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది. ఈ ఘటనపై ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ కూడా ఇంకా ఎలాంటి ప్రకటనా చేయలేదు. కాగా, పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో ఈ యుద్ధ విమానాన్ని బెంగళూరులోని హిందూస్తాన్ ఏరోనాటికల్ లిమిటెడ్ తయారు చేసింది.

# హమాస్ తరహాలో దాడులు.. ఆయుధాల సమీకరణ

గుర్తించారు. ఢిల్లీ పేలుడు, ఫరీదాబాద్ ఉగ్ర మాడ్యూల్‌తో సంబంధం ఉన్న వైద్యులు మొహమ్మద్ షకీల్, అదిల్ అహ్మద్ రాథర్, షాహీన్ సయీద్‌ను దర్యాప్తు అధికారులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్న విషయం తెలిసిందే. వీరిలో షకీల్, షాహీన్ ఫరీదాబాద్‌లోని అల్ ఫలాహ్ ఆసుపత్రిలో పనిచేస్తున్నారు. ఇక అహ్మద్ రాథర్ మాత్రం జమ్ము కశ్మీర్ అనంత్‌నాగ్‌లోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో ఉద్యోగి. అతడిని విచారించగా ఈ ఆయుధ డంప్ కుట్ర విషయం బయటపడింది. విదేశాల నుంచి ఇంపోర్ట్ చేసుకున్న ఆయుధాలను దాచేందుకు అనంత్‌నాగ్, శ్రీనగర్, బారాముల్లా, బుద్గాం, నౌగమ్‌లోని ఆసుపత్రులను ఈ ఉగ్ర మాడ్యూల్ పరిశీలించినట్లు దర్యాప్తులో తేలినట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడించాయి. మరోవైపు ఈ కేసు దర్యాప్తులో హమాస్ తరహాలో డ్రోన్లతో దాడులకు కుట్ర పన్నినట్లు వెలుగులోకి వచ్చిన విషయం తెలిసిందే. ఎర్ర కోట వద్ద ఈ నెల 10న ఆత్మాహుతి దాడికి ముందు ఈ ఉగ్ర ముఠా భారీ ఆయుధాలతో కూడిన డ్రోన్లతో రద్దీ ప్రదేశాల్లో దాడులు చేయాలని ప్రణాళిక రచించింది. ఇజ్రాయెల్‌పై 2023 అక్టోబర్ 7న హమాస్ ఉగ్రవాదులు జరిపిన దాడి తరహాలో దాడులకు పాల్పడాలని వీరు ప్రయత్నించారు. సూసైడ్ బాంబర్, డాక్టర్ ఉమర్ ఉన్ నబీతో కలిసి పని చేసిన జసిర్ బిలాల్ వానీ వురపు డానిష్ ఈ భయానక వివరాలను వెల్లడించాడు. ఇతనిని జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బృందం శ్రీనగర్‌లో అరెస్ట్ చేసింది. కారు బాంబు పేలుడుకు ముందే, డ్రోన్లకు భారీ ఆయుధాలను అమర్చి, రాకెట్లను తయారు చేసి, రద్దీ ప్రదేశాల్లో దాడులకు పాల్పడేందుకు సాంకేతిక సహకారాన్ని డానిష్ అందించాడని ఎన్ఐఏ ఓ ప్రకటనలో తెలిపింది. సూసైడ్ బాంబర్ ఉమర్‌తో సహ కుట్రదారుగా డానిష్ పని చేసినట్లు తెలిపింది. మీడియా కథనాల ప్రకారం, పెద్ద బ్యాటరీలతో అత్యంత శక్తిమంతమైన బాంబులను తీసుకెళ్లగలిగే డ్రోన్లను తయారు చేయడానికి డానిష్ ప్రయత్నించాడు. ఆయుధాలతో కూడిన డ్రోన్లను తయారు చేయడంలో అతనికి అనుభవం ఉంది. రద్దీ ప్రదేశాల్లో డ్రోన్ల దాడి చేయాలని నిందితులు ప్రయత్నించారు.

# ఢిల్లీలో ప్రమాదకరంగా గాలి కాలుష్యం

➢ మొదటి పేజి తరువాయి

నియంత్రించడానికి పాలసీలో మార్పులు రావాలని వైద్యులు సూచిస్తున్నారు. కాలుష్యం తీవ్ర స్థాయికి చేరుకున్న నేపథ్యంలో ఢిల్లీ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. స్పోర్ట్స్ యాక్టివిటీస్‌పై నిషేధం విధించింది. ఢిల్లీలో కాలుష్యం పెరుగుతుండటంతో స్పోర్ట్స్ యాక్టివిటీస్ ఆపేయాలని రెండు రోజుల క్రితం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలో ప్రభుత్వం అప్రమత్తం అయింది. సాధారణంగా ఢిల్లీలోని స్కూల్స్ చలికాలంలో స్పోర్ట్స్ మీట్స్ కండక్ట్ చేస్తూ ఉంటాయి. కాలుష్యం పెరగటంతో నవంబర్, డిసెంబర్ నెలలో నిర్వహించే క్రీడలను నిర్వహించొద్దని ఢిల్లీ ప్రభుత్వం స్కూళ్లను ఆదేశించింది. ఇకపోతే ఢిల్లీలో గాలి నాణ్యతలు క్షీణించాయి. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ప్రమాదకర స్థాయిలో గాలి నాణ్యతలు నమోద్యాయి. దీంతో ఆ గాలి ప్రాణాంతకంగా మారుతుందని పలువురు నిపుణులు ఆవేదన వ్యక్తం చేశారు. రాజధాని ప్రాంతంలో 80 శాతం నివాసితులు గాలి నాణ్యతలు క్షీణించడం వల్ల అనారోగ్యాలపాలవుతున్నారు. కనీసం కుటుంబంలో ఒక్కరైనా శ్వాసకోశ సమస్యలతో బాధపడుతున్నారని పలు సర్వేలు వెల్లడించాయి. మాస్క్‌లు, ఎయిర్ ప్యూర్గి÷యైర్‌లు కొంత రక్షిస్తున్నప్పటికీ.. ఈ సమస్యను పరిష్కరించడానికి ఏడాది పొడవునా కచ్చితమైన విధాన మార్పు అవసరమని వైద్యులు సూచించారు. శుక్రవారం ఉదయం 9 గంటల సమయానికి ఎక్యూఐ 370 స్థాయి వద్ద నమోదైంది. దీంతో వీటి స్థాయిల్ని కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి వెరీపూర్ కేటగిరీలో వర్గీకరించింది. ఢిల్లీలో కొన్ని ప్రాంతాల్లో ఎక్యూఐ తీవ్ర స్థాయిలో నమోదైంది. చాందినీ చౌక్, ఆనంద్ విహార్, ముండ్కా, బవానా, నరేలా, డిటియు- వజీర్‌పూర్‌లలో 400కి పైగా ఎక్యూఐ నమోదైంది. 18 పర్యవేక్షణా కేంద్రాల్లో 400 పైగానే ఎక్యూఐ నమోదైంది. గత కొన్ని రోజుల్లోనే కాకుండా.. వచ్చే వారంలో ఆరు రోజులు కూడా తీవ్ర ప్రమాదకర స్థాయిలోనే గాలి నాణ్యతలు నమోదయ్యే అవకాశం ఉందని భూశాస్త్రాల మంత్రిత్వశాఖ అంచనా వేసింది. గాలి కదలికలు సరిగ్గా లేకపోవడం, శీతాకాలం కారణంగా గాలి నాణ్యతలు ప్రమాదకర స్థాయిలో నమోదయ్యే అవకాశం ఉందని తెలిపింది. ఢిల్లీలో గాలి ఎంత కాలుష్యంగా ఉందో నెట్టింట వైరల్ అవుతున్న ఫొటోలే నిదర్శనం. దేశ రాజధానిలో వాయు కాలుష్యం పెరిగిపోవటానికి పంట వ్యర్థాలను తగలబెట్టడం ప్రధాన కారణం అవుతోంది. ఢిల్లీ చుట్టు పక్కల ఉండే రాష్ట్రాల ప్రజలు పెద్ద సంఖ్యలో పంట వ్యర్థాలను తగలబెడుతూ ఉన్నారు. దాని కారణంగా ఢిల్లీలో కాలుష్యం పెరుగుతోంది. అధికారులు పోలీస్ కేసులు నమోదు చేస్తున్నా.. భార్గీ÷న్లు వేస్తున్నా కూడా రైతులు మారటం లేదు. పంట వ్యర్థాలను కాలుస్తూనే ఉన్నారు.

## గురుకుల పాఠశాలలో విషాదం

విద్యార్థులందరూ భోజనం చేసేందుకు వెళ్లగా.. ప్లేట్ తెచ్చుకునేందుకు కావ్య తిరిగి తరగతి గది వద్దకు వెళ్లింది. భోజనం చేసేందుకు కావ్య ఎంతకీ రాకపోవడంతో.. తీసుకొచ్చేందుకు తోటి విద్యార్థులు వెళ్లారు. అయితే కావ్య.. తరగతి గదిలో చున్నీతో ఫ్యానుకు ఉరివేసుకొని ఉండడాన్ని గమనించి కేకలు వేశారు. వెంటనే స్పందించిన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది జంగారెడ్డిగూడెం ప్రాంతీయ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే విద్యార్థిని మృతి చెందిందని వైద్యులు నిర్ధరించారు. ఘటనా స్థలాన్ని జంగారెడ్డిగూడెం సీఐ సుభాష్, ఎస్సై వీరప్రసాద్ పరిశీలించారు. తోటి విద్యార్థులతో మాట్లాడి వివరాలు సేకరించారు. కావ్య తండ్రి గంగాధర్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. తల్లి ఉష డయాలసిస్ పేషెంట్ కావడంతో కొంతకాలంగా చికిత్స పొందుతున్నారు. విద్యార్థిని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది.

## మూడేళ్లు.. 3 వేల 'పార్టీలు'

➢ మొదటి పేజి తరువాయి

విషయాలు వెల్లడించినట్టు తెలిసింది. విజయవాడ జిల్లా జైల్లో ఉన్న అతన్ని విచారించడానికి కోర్టు కొద్దిరోజుల క్రితం అనుమతి ఇచ్చింది. ఈ క్రమంలో టాస్క్‌ఫోర్స్ పోలీసు లు లోహిత్ యాదవ్‌ను విచారించిస్తున్నారు.

**కొందరితో మొదలై..**

ఒక పార్టీలో కొందరు, ఇంకో పార్టీలో ఇంకొందరు, మరో పార్టీలో మరికొందరు ఇలా మత్తు గ్యాంగ్ పెరుగుతూ పోయింది. కొండారెడ్డికి విజయవాడ జిల్లా జైల్లో ఉన్న జోగా లోహిత్ యాదవ్‌కు మధ్య ఈ విధంగానే పరిచయం ఏర్పడింది. ఈ కేసులో రిమాండ్ ఖైదీగా ఉన్న ఇంజనీరింగ్ విద్యార్థి అర్జాల శ్రీవాత్సవ్, వైజాగ్‌కు చెందిన హర్షవర్ధన్ నాయుడు స్నేహితులు. ఇంజనీరింగ్‌లో శ్రీవాత్సవ్‌కు హర్షవర్ధన్ నాయుడు సీనియర్. ఇద్దరూ కలిసి పలు పుట్టినరోజు పార్టీలకు వెళ్లారు. హర్షవర్ధన్ ద్వారా శ్రీవాత్సవ్‌కు లోహిత్ యాదవ్ పరిచయమయ్యాడు. విశాఖపట్నంలో కొండలపైన, అపార్టుమెంట్లలో జరిగిన పార్టీలకు కొండారెడ్డి డ్రగ్స సరఫరా చేసేవాడు. అలా లోహిత్‌కు, కొండారెడ్డికి మధ్య మత్తు బంధం ఏర్పడి మరింత బలపడింది. కొండారెడ్డి తెర వెనుక ఉండి లోహిత్ యాదవ్‌కు టాస్క్ అప్పగించేవాడు. ఏ పార్టీ జరిగినా 'కిక్' కచ్చితంగా ఉండేది. మత్తు పదార్థాలను ఇంజనీరింగ్ విద్యార్థుల ద్వారా లోహిత్ యాదవ్ బెంగళూరు నుంచి తెప్పించేవాడు. బెంగళూరులో ఈ డ్రగ్‌ను మల్లెల మధుసూదన్‌రెడ్డి సమకూర్చేవాడు. కొద్దిరోజుల క్రితమే విజయవాడలోని మాచవరం పోలీసులు మధుసూదన్‌రెడ్డిని జైలుకు పంపారు. కాగా, టాస్క్‌ఫోర్స్ పోలీసులు లోహిత్ యాదవ్ ఫోన్‌ను పరిశీలించినట్టు తెలిసింది. దీనిలో కొండారెడ్డికి, లోహిత్‌కు మధ్య 1,500కు పైగా కాల్స్ ఉన్నట్టు గుర్తించారు. మామూలు కాల్స్‌తో పాటు వాట్సాప్ కాల్స్ మాట్లాడుకున్నట్టు తెలుసుకున్నారు.

# జగన్ ఆర్థిక దోపిడీకారు

విరుచుకుపడ్డారు. శుక్రవారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో పేదవాడైనా, సంపన్నుడైనా అందరికీ ఒకటే న్యాయమని.. చట్టం ముందు అందరం సమానమే అని అన్నారు. జగన్ ఆర్థిక నేరాలపై 11 సీబీఐ, 9 ఈడీ ఛార్జిషీట్లు ఫైల్ అయ్యాయని అన్నారు. అక్రమాస్తుల కేసులో జగన్ రెడ్డి కోర్టుకు హాజరయ్యారని చెప్పే దమ్ము, ధైర్యం బ్లూ మీడియాకు లేదని మండిపడ్డారు. తనకు ఫోనే లేదని చెప్పిన జగన్ రెడ్డి యూరప్ పర్యటన సందర్భంగా న్యాయస్థానానికి ఇచ్చిన నెంబర్ ట్రాక్ కాలేదన్నారు. ప్రజల పక్షాన పోరాటాలు చేసినందుకు తనపై తండ్రి, కొడుకులు తొంభై కేసులు పెడితే 19 ఏళ్లుగా వాయిదాలకు తిరుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. పక్క రాష్ట్రాల్లో ఉండి ఏపీపై విషం చిమ్ముతున్న బ్లూ మీడియా ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. సిద్ధం సిద్ధం అంటే ప్రజలు 11 ఇచ్చారని.. ఇక రప్పా.. రప్పా అంటే ఒక్క సీటుకే పరిమితం చేస్తారంటూ మాజీ మంత్రి దేవినేని ఉమా వ్యాఖ్యలు చేశారు.

# ఘనంగా తంటికొండ దేవస్థానం చైర్మన్ అచ్చన్న దొర జన్మదిన వేడుకలు..

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, నవంబర్ 21...



గోకవరం మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, తంటికొండ వెంకటేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి అచ్చన్న దొర జన్మదిన వేడుకలు శుక్రవారం తంటికొండ గ్రామంలో తెదేపా శ్రేణుల నడుమ అత్యంత ఘనంగా జరిగాయి. అచ్చన్న దొర జన్మదినం సందర్భంగా గోకవరం మండలంలో గల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు తంటికొండ గ్రామంలోని ఆయన స్వగృహం లో జరిగిన జన్మదిన వేడుకల్లో పాల్గొని, అచ్చన్న దొరకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా అచ్చన్న దొర మాట్లాడుతూ దేవస్థానం చైర్మన్ గా వెంకటేశ్వర స్వామి వారికి సేవ చేసుకునే అవకాశాన్ని కల్పించిన జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి డైరెక్టర్ జ్యోతుల నెహ్రూ కు, కాకినాడ జిల్లా తెదేపా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ఈరోజు నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నన్ను ఆదరించి, అభిమానించే గ్రామ ప్రజలందరికీ జీవితాంతం రుణపడి ఉంటానని బదిరెడ్డి అచ్చన్న దొర అన్నారు....

## నియోజకవర్గంలో నిలిచిన అభివృద్ధి – నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని జెడ్సీకి ఎంఎల్ఏ వినతి

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, నవంబర్ 21



కూకట్పల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అభివృద్ధి నిలిచిపోయిందని, గత ప్రభుత్వంలో మంజూరైన పనులను కూడా పూర్తి చేయలేని దుస్థితి నెలకొందని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి నియోజకవర్గం అభివృద్ధి పనులపై వినతి పత్రం అందజేశారు. తొమ్మిది డివిజన్లలో సమస్యలు రోజు రోజుకు పేరుకుపోతున్నాయని, నిధుల మంజూరు విషయంలో జోనల్ కమిషనర్ కూకట్పల్లి నియోజకవర్గంపై చిన్న చూపు చూడటం సరికాదన్నారు. ఇతర ప్రాంతాలకు ఎక్కువ నిధులు ఇచ్చి తొమ్మిది డివిజన్లు ఉన్న కూకట్పల్లికి మాత్రం తక్కువ నిధులు కేటాయించడం బాధాకరమన్నారు. నిధులు లేక రోడ్లు, నాలాలు , శ్మశానవాటికల అభివృద్ధి నిలిచి పోయిందని సత్వరం పనులు చేపట్టాలని కోరారు. గడిచిన ప్రభుత్వంలో మంజూరైన పనులు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్న ముందుకు సాగకపోవడం దురదృష్టకరమని అన్నారు. స్పందించిన జోనల్ కమిషనర్ సమీక్ష నిర్వహించి తగిన చర్యలు తీస

## 1965లో స్థాపించబడిన యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ హైదరాబాద్ ( వజ్రోత్సవ వేడుకలను ప్రారంభించిన తెలంగాణ ఉప ముఖ్యమంత్రి: మల్లు భట్టి విక్రమార్క

ఐ ఎన్ బి టైమ్స్ కూకట్పల్లి ప్రతినిధి, నవంబర్ 21




విద్యార్థులు, అధ్యాపకులు పూర్వ విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ, విద్య, నైపుణ్యాలు, ఉపాధిలో బలమైన పునాదుల ద్వారా తెలంగాణ భవిష్యత్తు వృద్ధి జరుగుతుందని అదే నిబద్ధత 'తెలంగాణ రైజింగ్ 2047' పత్రంలో ప్రతిబింబిస్తుందని అన్నారు. తెలంగాణను గ్లోబల్ గ్రోత్ ఇంజిన్‌గా మార్చడంలో తెలంగాణ రాష్ట్రంలోని ప్రతి వాటాదారుడు సహకరించాలని ఆయన అభ్యర్థించారు JNTUH కీలక పాత్ర పోషించాల్సి ఉంది అని ఆయన పేర్కొన్నారు.
1965లో నాగార్జున సాగర్ ఇంజనీరింగ్ కళాశాల నుండి 1972లో భారతదేశంలో మొట్టమొదటి సాంకేతిక విశ్వవిద్యాలయంగా నేడు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన క్యాంపస్‌గా అవతరించడంలో కళాశాల ఆరు దశాబ్దాల వారసత్వాన్ని ఆయన ప్రశంసించారు. JNTUH ఒక విశ్వవిద్యాలయంగా లక్షలాది మంది ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, నిర్వాహకులు సాంకేతిక నిపుణులను పోషించిందని ఆయన అన్నారు. JNTUHను "జాతీయ ఆస్తి"గా అభివర్ణించిన ఆయన, 200 కంటే ఎక్కువ అనుబంధ



## మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ...

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, నవంబర్ 21...

వైస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పిలుపు మేరకు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహం,రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి, విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్, తోట శ్రీ రాంజీ అదేశాలు మేరకు ఎంపీపీ సుంకర శ్రీవల్లీ వీరబాబు ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ గోకవరం లో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ చేయడం చాలా దుర్మార్గమైన చర్య అని, పేద, బడుగు బలహీన వర్గాలకు, విద్య, వైద్యం అందని ద్రాక్షలా మారుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వారికి నచ్చిన వారికి దోచి పెట్టే విధంగా జీవోలు ఉంటున్నాయని ఇలాంటి విధానాలను మానుకోవాలని హెచ్చరించారు. ప్రభుత్వం ఆ నిర్ణయాలను మాను కునేంతవరకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పోరాటలు చేస్తూనే ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్సార్ సీపీ రైతు విభాగం జాయింట్ సెక్రటరీ దాసరి చినబాబు, వైసీపీ నాయకులు సుంకర వెంకట రమణ,జిల్లా వైస్సార్ సీపీ టి.యూ.సి.విభాగం ఉపాధ్యక్షులు నారాలశెట్టి నరసయ్య,జిల్లా వైస్సార్ సీపీ క్రిస్టియన్ మైనారిటీ విభాగం సెక్రటరీ అంబటి అబ్రహం, రాష్ట్ర వైస్సార్ సీపీ ఎస్సి సెల్ విభాగం సెక్రటరీ తోలేటి రాంప్రసాద్,గోకవరం మండల వైస్సార్ సీపీ ఎస్సి సెల్ అధ్యక్షులు బిజ్జి రాజు, గోకవరం టౌన్ ఉపాధ్యక్షులు మచ్చ మురళి,వీర్ల వెంకటేశ్వరరావు,గోకవరం వైస్సార్ సీపీ టౌన్ అధ్యక్షులు బాడితబోయిన చిన్న,గోకవరం మండల కమిటీ వైస్సార్ సీపీ ఎడ్యుక్యూటి మెంబర్ నందూరి బుజ్జి,యువజన విభాగం అధ్యక్షు బొర్రా శేఖర్,మండల వైస్సార్ సీపీ సెక్రటరీ బొడ్డపాటి వీరచంద్రం నాగేంద్రుడు,మహిళలు పాల్గొన్నారు..

## సంస్కృతి, సాంప్రదాయాలను పరిరక్షించుకోవాలి

### రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాలబి చక్రద్వారా బంధంలో ఘనంగా లక్ష దీపోత్సవం కార్యక్రమం

ఐ ఎన్ బి టైమ్స్, గోకవరం ప్రతినిధి, నవంబర్ 21...

రాజానగరం మండలం శ్రీ చక్రద్వారా బంధం గ్రామంలోని శ్రీశ్రీశ్రీ భవాని సమేత చంద్రమౌళీశ్వర స్వామి దేవస్థానం వద్ద గురువారం రాత్రి లక్ష దీపోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. కమిటీ వారి ఆహ్వాన మేరకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అలయంలో స్వామి వారిని దర్శించుకొని, పూజలు నిర్వహించారు. దీపాలను వెలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతి ఒక్కరు పాటించాలన్నారు. సనాతన ధర్మ పరిరక్షణకు నిరంతరం కృషి చేస్తానన్నారు. మనమందరం భారతీయులమని, కులమతాలకు అతీతంగా కలిసికట్టుగా జీవించాలని సూచించారు. ఆలయం వద్ద వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సహకారం అందించాలని ఆలయ కమిటీ సభ్యులు కంబాల శ్రీనివాసరావుని కోరారు. స్పందించిన ఆయన లక్ష రూపాయలు విరాళాన్ని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో రాజానగరం బీజేపీ మండల అధ్యక్షులు ఆళ్ల శివ నాగరాజు, రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, నాగ రమేష్, దేశాల నరేష్, మండే గౌతంమ్, నందూరి దుర్గారావు, రాంబాబు, కమిటీ సభ్యులు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు...



# ప్రజలను ఆందోళనకు గురి చేస్తున్న హార్ట్ ఫెయిల్యూర్స్.. ఈ లక్షణాలను గమనిస్తే ముందుగానే అడ్డుకోవచ్చు..



ప్రస్తుతం చాలా మంది గుండె జబ్బుల బారిన పడుతున్న విషయం తెలిసిందే. గుండె జబ్బుల్లో అనేక రకాలు ఉంటాయి. వాటిల్లో చాలా మందికి హార్ట్ ఎటాక్ వస్తుంటుంది. రక్త నాళాల్లో ఏవైనా అడ్డంకులు ఏర్పడితే రక్త సరఫరాకు ఆటంకం కలిగి అప్పుడు హార్ట్ ఎటాక్ వస్తుంది. అయితే ప్రస్తుతం చాలా మందికి హార్ట్ ఫెయిల్యూర్ అవుతోంది. దీంతో ఉన్న చోటనే కుప్పకూలి పడిపోతున్నారు. వెంటనే ప్రాణాలను విడుస్తున్నారు. హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందించే సమయం కూడా ఉండడం లేదు. ఈ క్రమంలోనే హార్ట్ ఫెయిల్యూర్ అనేది ప్రస్తుతం చాలా మందిని ఆందోళనకు గురి చేస్తోంది. రక్త నాళాల ద్వారా రక్తాన్ని గుండె సరిగ్గా పంప్ చేయలేకపోతే అప్పుడు గుండె కండరాలపై తీవ్రమైన ఒత్తిడి పడుతుంది. దీంతో గుండె కండరాలు బలహీనంగా మారుతాయి. ఇది హార్ట్ ఫెయిల్యూర్‌కు దారి తీస్తుంది. దీని వల్ల మనిషి ఉన్న చోటనే కుప్పకూలి ఆకస్మికంగా చనిపోతాడు. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు మన శరీరం మనకు పలు లక్షణాలు, సంకేతాలను తెలియజేస్తుంది.

### శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు..

హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు శరీరంలో అనేక మార్పులు వస్తాయి. ముఖ్యంగా శ్వాస తీసుకోవడంలో ఇబ్బందిగా అనిపిస్తుంది. తరచూ ఈ సమస్య బారిన పడుతుంటారు. ఈ లక్షణం గనక ఉందంటే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. దీన్ని నిర్లక్ష్యం చేస్తే పరిస్థితి ప్రాణాంతకంగా మారుతుంది. కనుక ఈ సమస్య ఉన్నవారు వెంటనే డాక్టర్‌ను కలిసి పరీక్షలు చేయించుకుని అవసరం అయితే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో హార్ట్ ఫెయిల్యూర్ అవకుండా ముందుగానే ప్రాణాలను రక్షించుకోవచ్చు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తరచూ దగ్గు వస్తుంది. ఊపిరితిత్తుల్లో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. దగ్గినప్పుడు కొందరికి రక్తం కూడా పడుతుంది. ఇలాంటి లక్షణం ఉన్నా వెంటనే జాగ్రత్త పడాలి. డాక్టర్‌ను కలిసి చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది.

### తీవ్రమైన అలసట, నీరసం..

హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు తీవ్రమైన అలసట, నీరసం ఉంటాయి. తరచూ ఈ సమస్యలు వస్తుంటాయి. చిన్న పనిచేసినా అలసి పోతుంటారు. బాగా నీరసంగా అనిపిస్తుంది. గుండె రక్తాన్ని పంప్ చేసేందుకు తీవ్రంగా శ్రమిస్తుంది. గుండె కండరాలపై ఒత్తిడి కూడా పడుతుంది. అందుకనే నీరసం, అలసట విపరీతంగా ఉంటాయి. అలాగే హార్ట్ ఫెయిల్యూర్ అయ్యే ముందు కొందరికి కాలి మడమల్లో వాపులు కనిపిస్తాయి. శరీరంలో ద్రవాలు అధికంగా చేరడం వల్ల ఇలా జరుగుతుంది. కిడ్నీలపై భారం పడి కిడ్నీలు సరిగ్గా పనిచేయకపోయినా ద్రవాలు ఇలా అధికంగా చేరతాయి. అయితే హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కూడా ఇలా జరుగుతుంది. కనుక ఈ విషయంలోనూ నిర్లక్ష్యం చేయకూడదు.

### సడెన్‌గా బరువు పెరగడం..

హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరు అకస్మాత్తుగా ఉన్నట్లుండి సడెన్‌గా బరువు పెరుగుతారు. అలాగే ఎల్లప్పుడూ గుండె దడగా ఉంటుంది. గుండె అసాధారణ రీతితో కొట్టుకుంటుంది. హార్ట్ ఫెయిల్యూర్ అవడానికి ముందు కొందరికి జీర్ణాశయం, పేగుల్లో ద్రవాలు ఎక్కువగా చేరతాయి. ఈ కారణంగా కొందరికి జీర్ణాశయం కుచించుకుపోతుంది. దీంతో పొట్ట ఎల్లప్పుడూ నిండుగా ఉన్న భావన కలుగుతుంది. కాస్త భోజనం చేసినా చాలు కడుపు నిండినట్లుగా అనిపిస్తుంది. అలాగే ఆకలి కూడా ఉండదు. ఇక హార్ట్ ఫెయిల్యూర్ అయ్యేందుకు ముందు కొందరికి ఆరోగ్యం వేగంగా క్షీణిస్తుంది. అప్పటి వరకు ఆరోగ్యంగా ఉన్నవారు కూడా ఉన్నట్లుండి సడెన్‌గా తీవ్రంగా శుష్కించిపోతారు. ఇలా హార్ట్ ఫెయిల్యూర్‌కు ముందు పలు లక్షణాలు కనిపిస్తాయి. వీటిని గుర్తించడం ద్వారా ముందుగానే చికిత్స తీసుకుంటే ప్రాణాంతకం కాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

# మీ నాలుక ఏ రంగులో ఉంది..? దాన్ని బట్టి మీకున్న వ్యాధి ఏమిటో ఇలా సులభంగా గుర్తించండి..!



మనం తినే ఆహారానికి సంబంధించి వాసనను చూపే శక్తి ముక్కుకు ఉంటుంది. వాసన చూడగానే కొన్ని వంటకాలను తినాలనిపిస్తుంది. ఇక నాలుక ద్వారా ఆ వంటకాలను రుచి చూస్తాం. అయితే నాలుక అనేది కేవలం రుచిని తెలపడం మాత్రమే కాదు, ఇంకా అనేక పనులు చేస్తుంది. మనకు కలిగే అనారోగ్య సమస్యలు లేదా వ్యాధులకు సంబంధించిన లక్షణాలను అది ముందుగానే తెలియజేస్తుంది. అందుకనే డాక్టర్ల వద్దకు వెళ్లినప్పుడు వారు ముందుగా నాలుకను చూస్తారు. దీంతో మనకు ఉన్న రోగాలను వారు సులభంగా గుర్తించగలుగుతారు. మనకు వచ్చే అనేక వ్యాధులకు సంబంధించిన లక్షణాలు ముందుగా నాలుకపైనే మనకు తెలుస్తాయి. కొన్ని రకాల వ్యాధులు ఉన్నప్పుడు నాలుక రంగు మారడం లేదా నాలుకపై పూత, పుండ్లు రావడం, తెల్లగా లేదా ఇతర రంగుల్లో పూత వేసినట్లు కనిపించడం వంటివి నాలుకపై దర్శనమిస్తుంటాయి. వాటిని బట్టి డాక్టర్లు మనకు వచ్చిన వ్యాధిని నిర్ధారించి అందుకు అనుగుణంగా చికిత్స ఇస్తారు. అయితే నాలుక ఉన్న పరిస్థితిని బట్టి మనం కూడా కొన్ని రకాల వ్యాధులను ముందుగానే తెలుసుకోవచ్చు.

### నాలుకపై తెల్లని పూత ఉంటే..

నాలుక చాలా వరకు లైట్ పింక్ రంగులో ఉంటుంది. ఎలాంటి రోగం లేదా అనారోగ్య సమస్య లేకుండా ఆరోగ్యవంతంగా ఉన్నవారి నాలుక ఇలా లేత పింక్ రంగులో దర్శనమిస్తుంది. ఇలా నాలుక ఉంటే ఎలాంటి రోగాలు లేవని, ఆరోగ్యంగానే ఉన్నారని అర్థం చేసుకోవాలి. అయితే ఇలా నాలుక ఉన్నప్పుడు దానిపై కాస్త తెల్లని పూత ఉన్నా ఫర్వాలేదు. ఆరోగ్యంగానే ఉన్నారని గుర్తించాలి. ఇక నాలుకపై తెల్లని రంగు పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు నోటి సమస్యలతో బాధపడుతున్నారని అర్థం. నోరు శుభ్రంగా లేకపోయినా, దంతాలు, చిగుళ్ల సమస్యలు ఉన్నా లేదా శరీరం డీహైడ్రేషన్ బారిన పడినా ఇలా నాలుకపై తెల్లని పూత అధికంగా కనిపిస్తుంది. అలాగే ఫ్లూ వంటి సమస్యలు ఉన్నా ఇలాగే అవుతుంది. కనుక నాలుకపై తెల్లని పూత మరీ అధికంగా ఉంటే అలాంటి వారు డాక్టర్‌ను సంప్రదించి తగిన అనారోగ్య సమస్యను గుర్తించి అందుకు అనుగుణంగా డాక్టర్ చే చికిత్స తీసుకోవాల్సి ఉంటుంది. దీంతో నాలుకపై ఉండే తెల్లని పూత తొలగిపోతుంది. అలాగే అనారోగ్య సమస్య కూడా తగ్గుతుంది.

# మీ ఇంట్లో దోమలు ఉన్నాయా..? అయితే ఈ మొక్కలను పెంచుకోండి..!



ఎన్ని సీజన్లు మారినా కూడా దోమలు అనేవి ఎప్పుడూ ఉంటూనే ఉంటాయి. వర్షాకాలం సీజన్‌లోనే కాదు, ప్రతి కాలంలోనూ దోమలు మనల్ని కుట్టి ఇబ్బందులు పెడుతూనే ఉంటాయి. ఈ క్రమంలోనే దోమలు అంటే ప్రజలు హడలిపోతుంటారు. ముఖ్యంగా చిన్నారులను దోమలు కుట్టి వారికి ఎక్కడ జ్వరాలు వస్తాయో, వారు ఎలా ఇబ్బంది పడతారో అని పెద్దలు ఆందోళన చెందుతారు. ఈ క్రమంలోనే దోమలను తరిమేందుకు అనేక రకాల ప్రయత్నాలు చేస్తుంటారు. అయితే పలు రకాల మొక్కలను ఇంట్లో పెంచుకుంటే అవి దోమలను తరిమే ఔషధ మొక్కలుగా పనిచేస్తాయి. అలాగే గాలిని సైతం శుద్ధి చేస్తాయి. కొన్ని రకాల మొక్కల నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. ఈ క్రమంలో అలాంటి మొక్కలను ఇంట్లో పెంచుకోవడం వల్ల చాలా సులభంగా దోమలను తరిమేయవచ్చు.

### ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్..

దోమలను తరిమేయడంలో ది ఫోర్ ఒ క్లాక్ ఫ్లవర్ అనే మొక్క అద్భుతంగా పనిచేస్తుంది. దీన్నే అనే శాస్త్రీయ నామంతోనూ పిలుస్తారు. ఈ మొక్క పెరూ దేశానికి చెందినది. మన దేశంలో ప్రస్తుతం అనేక నర్సరీల్లో దీన్ని విక్రయిస్తున్నారు. ఈ మొక్కను ఇంట్లో పెంచుకోవడం వల్ల ఎంతో మేలు జరుగుతుంది. ఇది మధ్యాహ్నం, సాయంత్రం సమయంలో పూలను పూస్తుంది. కనుకనే ఆ మొక్కకు ఆ పేరు వచ్చింది. ఈ మొక్కకు చెందిన పువ్వులు దోమలను తరిమేస్తాయి. అలాగే దోమ లార్వాను కూడా నాశనం చేస్తాయి. ఈ మొక్కను ఇంట్లో ద్వారాలు, కిటికీల వద్ద చాలా సులభంగా పెంచుకోవచ్చు. దీంతో దోమలను తరిమేయవచ్చు. దోమల నుంచి రక్షణ లభిస్తుంది.

### లావెండర్..

తులసి మొక్కను సాధారణంగా చాలా మంది ఇంటి బయట పెంచుతారు. కానీ దీన్ని ఇంట్లో కూడా పెంచుకోవచ్చు. ఇందులో అనేక ఔషధ గుణాలు ఉంటాయి. దీని నుంచి వచ్చే వాసన దోమలకు పడదు. కనుక తులసి మొక్కను ఇంట్లో పెంచుకుంటే ఎంతో మేలు జరుగుతుంది. తులసి ఆకులు అనేక ఔషధ గుణాలను కలిగి ఉండి పలు వ్యాధులను నయం చేయడంలో సహాయం చేస్తాయి. తులసి ఆకులకు దోమలను తరిమే శక్తి ఉంటుంది. తులసి ఆకుల రసాన్ని కొద్దిగా తీసుకుని నీటిలో కలిపి ఆ మిశ్రమాన్ని బాటిల్‌లో పోసి ఇంట్లో దోమలు ఉండే ప్రదేశాల్లో స్ప్రే చేయాలి. దీని వల్ల దోమలు పారిపోతాయి. అలాగే ఇంట్లో తులసి మొక్కను కూడా పెంచుకోవచ్చు. ఇక లావెండర్ అనే మొక్కను సైతం ఇంట్లో పెంచుకోవచ్చు. ఇది కూడా దోమలను తరిమేస్తుంది. లావెండర్ మొక్క పువ్వుల నుంచి అద్భుతమైన వాసన వస్తుంది. ఇది దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను ఇంట్లో పెట్టుకుంటే మేలు జరుగుతుంది. ఈ మొక్క గాలిని సైతం శుద్ధి చేస్తుంది. స్వచ్ఛమైన గాలిని అందిస్తుంది. కనుక లావెండర్ మొక్కను ఇంట్లో పెంచుకోవాలి.

### బంతి పూల మొక్కలు..

బంతి పూల మొక్కలను చాలా మంది తమ ఇంటి ఆవరణలో పెంచుకుంటారు. అయితే ఈ మొక్కలను ఇంట్లోనూ పెంచుకోవచ్చు. ఈ పువ్వుల నుంచి వచ్చే వాసన కూడా దోమలకు పడదు. బంతి పూల మొక్కలు కూడా దోమలను తరిమేస్తాయి. ఈ పువ్వులను కాస్తంత నలిపి చర్మానికి రాసుకుంటే దోమలు కుట్టవు. ఇలా ఈ మొక్క మనకు దోమల నుంచి రక్షణను అందిస్తుంది. అలాగే ఈ మొక్కలు గాలిని సైతం శుద్ధి చేయగలవు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇక జెరేనియం అనే మొక్కను ఇంట్లో పెంచుకుంటున్నా ఉపయోగం ఉంటుంది. ఈ మొక్క పువ్వుల వాసన నిమ్మకాయల వాసనను పోలి ఉంటుంది. ఈ మొక్క వాసన కూడా దోమలకు నచ్చదు. కనుక ఈ మొక్కను కూడా ఇంట్లో పెంచుకోవచ్చు. ఇలా ఆయా మొక్కలను ఇంట్లో పెంచుకుంటే దోమలను సులభంగా తరిమేయవచ్చు.

# ఈ సీజన్‌లో రోజూ టొమాటో సూప్‌ను తాగడం మరిచిపోకండి.. ఎన్నో లాభాలను పొందవచ్చు..



టొమాటోలను మనం రోజూ తింటూనే ఉంటాం. వీటితో అనేక రకాల కూరలను, వంటకాలను చేస్తుంటారు. చాలా వరకు కూరలు టొమాటోలు లేకుండా పూర్తి కావు. ప్రపంచ వ్యాప్తంగా అత్యధిక శాతం మంది ఉపయోగిస్తున్న కూరగాయల్లో టొమాటోలు ముందు వరుసలో నిలుస్తాయి. టమాటాలను కొందరు నేరుగా పచ్చిగానే తింటుంటారు. ఇంకొందరు రోజూ జ్యూస్ తయారు చేసి తాగుతారు. టొమాటోలలో అనేక పోషకాలు ఉంటాయి. ఇవి మనకు అనేక లాభాలను అందిస్తాయి. అయితే చలికాలంలో టొమాటోలతో సూప్ తయారు చేసి తాగితే ఎన్నో లాభాలు ఉంటాయి. టొమాటో సూప్ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. దీన్ని రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలని పోషకాహార నిపుణులు, వైద్యులు సూచిస్తున్నారు. టొమాటోలలో ఉండే అనేక యాంటీ ఆక్సిడెంట్లు ఈ సీజన్‌లో మనకు ఎంతో మేలు చేస్తాయి. మనల్ని పలు రోగాల నుంచి రక్షిస్తాయి.

### క్యాన్సర్ రాకుండా..

టొమాటోలతో సూప్ తయారు చేసి రోజూ ఉదయం లేదా సాయంత్రం సేవించాలి. దీన్ని వల్ల అనేక లాభాలను పొందవచ్చు. టొమాటోలలో లైకోపీన్ అధికంగా ఉంటుంది. ఇది శక్తివంతమైన కెరోటినాయిడ్స్ జాబితాకు చెందుతుంది. దీన్ని శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్‌గా కూడా చెప్పవచ్చు. సూప్ రూపంలో టొమాటోలను వండడం వల్ల ఇందులో లైకోపీన్ శాతం పెరుగుతుంది. దీంతో మనకు ఇంకా ఎక్కువ మేలు జరుగుతుంది. లైకోపీన్ వల్ల క్యాన్సర్ కణాలు నాశనం అవుతాయి. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. ముఖ్యంగా ప్రోస్టేట్, లంగ్స్, జీర్ణాశయ క్యాన్సర్లు రాకుండా ఉంటాయి. లైకోపీన్ వల్ల కణాలకు జరిగే నష్టం నివారించబడుతుంది. ఫ్రీ ర్యాడికల్స్‌ను తొలగిస్తుంది.

## రిజిస్ట్రేషన్ ఆఫీసుల్లో..
# ఏసీబీ భయం

### చెత్తబుట్టలో దస్తావేజు లేఖరుల గుర్తింపు కార్డులు

- సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు సమీపంలో దర్శనం
- దొంగచాటుగా పడేసి వెళ్లింది ఎవరు
- గుట్టు రట్టవుతుందని ఇలా చేశా

**మంచిర్యాల**



మంచిర్యాలలో సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంపై ఏసీబీ అధికారుల ఆకస్మిక సోదాల విషయం ముందే లీక్ అయ్యిందా..? ఏసీబీ అధికారులు వస్తున్నారనే సమాచారంపై సబ్ రిజిస్ట్రార్ కార్యాలయానికి ఏమైనా ఉప్పందిందా..? సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలో కుప్పలు తెప్పలుగా దస్తావేజు లేఖరు (డాక్యుమెంట్ రైటర్స్)ల ఐడెంటిటీ కార్డులు చెత్తకుప్పలో దర్శనమిచ్చిన దరిమిలా పై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. వాటి పై సందేహాలు సహజంగానే కలుగుతున్నాయి. దస్తావేజు లేఖరుల ఐడెంటిటీ కార్డులతో పాటు పలు ఫోటోలు.. చించివేసిన ఇతర కాగితాలు దర్శనమివ్వడంతో అసలు ఏం జరిగి ఉంటుంది..? అనే అంశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. ముందే వీటన్నింటినీ చెత్తకుప్పలో పడేశారా..? లేకుంటే ఏసీబీ అధికారులు వచ్చి వెళ్లాక ఈ పని చేశారా..? అనేది కూడా చర్చకు దారితీస్తోంది. మంచిర్యాల జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఇటీవల ఆకస్మిక సోదాలకు వచ్చిన విషయం తెలిసిందే. ఉమ్మడి ఆదిలాబాద్ ఏసీబీ డిఎస్పీ పి.మధు నేతృత్వంలో ఈనెల 14వ తేదీన ఈ సోదాలు జరిగాయి. రాష్ట్ర వ్యాప్తంగా 11 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఏకకాలంలో ఏసీబీ అధికారులు ఈ సోదాలు నిర్వహించారు. ఉన్నతాధికారుల అధికారుల ఆదేశాల మేరకు ఖచ్చితమైన సమాచారంతో ఈ సోదాలు జరిగినట్లు వార్తలు కూడా వచ్చాయి. ఇందులో భాగంగానే మంచిర్యాలలో అధికారులు ఆరోజు సాయంత్రం నుండి రాత్రి పదిన్నర గంటల వరకు సోదాలు నిర్వహించారు. అయితే ఈ సోదాల అనంతరం అంటే రెండు రోజుల తర్వాత మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం సమీపంలోని చెత్త కుప్పల్లో పలువురు ప్రైవేట్ దస్తావేజు లేఖరు(డాక్యుమెంట్ రైటర్స్)ల ఐడెంటిటీ కార్డులు పడేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అయితే ఈ కార్డులు ఇక్కడ ఎందుకు పడేశారు..? దీని వెనుక ఉన్న అసలు ఆంతర్యం ఏమిటి అనేది ప్రస్తుతం చర్చకు దారితీస్తోంది.

#### ఎందుకని ఈ పని చేశారు..?

ప్రైవేటు దస్తావేజు లేఖరులుగా కొనసాగుతున్న కొందరి ఐడెంటిటీ కార్డులు ఇలా పడేయడంతో.. వాటిని అలా ఎందుకు పడేశారు..? అనేది అంతు పట్టడం లేదు. ఏసీబీ అధికారులు ఎవరెవరు మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం పరిధిలో దస్తావేజు లేఖరులుగా పని చేస్తున్నారు..? ఎవరెవరు తప్పుడు రిజిస్ట్రేషన్లు చేయిస్తున్నారు..? అనే కోణంలో ఆరా తీస్తున్నారని తెలిసే ఈ పని చేశారా..? లేదంటే తమ గుట్టు రట్టు అవుతుందని పసిగట్టి కార్డులను ఇలా పడేశారా..? అన్నది ఆసక్తికరంగా మారింది. సబ్ రిజిస్టార్ కార్యాలయంలో పలువురు ప్రైవేటు వ్యక్తులు సంబంధిత కార్యాలయ సిబ్బందికి బినామీలుగా కొనసాగుతున్నారనే ఆరోపణల నేపథ్యంలో ఇటీవల కొందరిని తీసేసిన సంగతి తెలిసిందే. అయితే వారిలో మరో ఇద్దరు మాత్రం ఇంకా రహస్యంగా కొనసాగుతున్నట్లు సమాచారం. ఏదేమైనా ఈ ఐడెంటిటీ కార్డులు చెత్తకుప్పలో దర్శనమిచ్చిన తీరు పై విభిన్న చర్చలు సాగుతుండడంతో పాటు విభిన్న అనుమానాలు, అభిప్రాయాలు కూడా వ్యక్తం అవుతున్నాయి.

# గోల్డెన్.. నిఖత్!

- గాయాల నుంచి కోలుకొని అద్భుత రీ-ఎంట్రీ
- తెలంగాణ బాక్సర్‌కు ప్రముఖుల ప్రశంసలు
- నిఖత్ విజయం స్ఫూర్తి దాయకమన్న సీఎం రేవంత్




### వరల్డ్ బాక్సింగ్‌లో పసిడి పతకం

**హైదరాబాద్,** భారత బాక్సింగ్ స్టార్, తెలంగాణకు చెందిన నిఖత్ జరీన్ మరోసారి అద్భుత ప్రతిభను కనపరిచింది. గ్రేటర్ నోయిడాలో జరుగుతున్న వరల్డ్ బాక్సింగ్ కప్ 2025లో నిఖత్ 51 కిలోల విభాగంలో స్వర్ణ పతకం సాధించింది. నవంబర్ 20న జరిగిన ఫైనల్లో చైనీస్ తైపీకి చెందిన జువాన్ యి గువోపై నిఖత్ 5-0 తేడాతో వార్ వన్ సైడ్ లా విజయం సాధించింది . మాజీ ప్రపంచ చాంపియన్ అయిన నిఖత్‌కి ఈ స్వర్ణం ప్రత్యేకమైనది. దాదాపు రెండేళ్ల తర్వాత ఆమె సాధించిన తొలి అంతర్జాతీయ పతకమిది.




#### నిఖిత్ విజయం స్ఫూర్తిదాయకం: రేవంత్ రెడ్డి

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, నిఖత్ జరీన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అంతర్జాతీయ వేదికపై మరోసారి దేశ ఖ్యాతిని ఇనుమడింపజేశారని కొనియాడారు. నిఖత్ అసాధారణ విజయం యువతకు, వర్ధమాన క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తుందని సీఎం పేర్కొన్నారు. ఆమె భవిష్యత్ ప్రయత్నాల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

#### దేశం ఎంతోగానో గర్విస్తున్నది: వెంకయ్యనాయుడు

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ, భారత బాక్సర్ల అపూర్వ విజయంతో దేశం గర్విస్తోందని అన్నారు. ముఖ్యంగా, తెలంగాణ బిడ్డ అయిన నిఖత్ జరీన్ తన అద్భుతమైన పంచ్‌లతో స్వర్ణం గెలవడంపై ప్రత్యేక అభినందనలు తెలిపారు.

#### కఠోరశ్రమకు ఫలితం: కేటీఆర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కూడా నిఖత్‌ను ప్రశంసించారు. "నీ కఠోర శ్రమ, అలుపెరగని పట్టుదల భారత్‌కు, తెలంగాణకు గర్వకారణంగా నిలుస్తున్నాయి. పెద్ద కలలు కనే ఎంతో మంది యువతులకు నువ్వు స్ఫూర్తి" అని కేటీఆర్ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. నిఖత్ అంకితభావం ప్రతి విజయంలో కనిపిస్తోందని కవిత కొనియాడారు.

#### ఆమె అంకితభావానికి నిదర్శనం: డీజీపీ

ఆమె అంకితభావానికి నిదర్శనమని డీజీపీ శివధరరెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ పోలీస్ శాఖకు గర్వకారణంగా నిలిచిన నిఖత్ జరీన్‌కు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. క్రీడల్లో ఆమె సాధించిన ప్రమాణాలు ఇతర క్రీడాకారులకు ఆదర్శం అని అన్నారు. నిఖత్ భవిష్యత్తులో మరిన్ని శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇక సీఎం రేవంత్ రెడ్డి కూడా సోషల్ మీడియా వేదికగా నిఖత్ జరీన్ కు శుభాకాంక్షలు తెలిపారు.

# శుభ్‌మన్ గిల్‌కు రెస్ట్..
## కెప్టెన్ పగ్గాలు రిషబ్ పంత్ చేతికి

- మెడ నొప్పితో బాధపడుతున్న గిల్
- గువాహటి టెస్టులో జట్టులో సాయి సుదర్శన్
- రేపటి నుంచి దక్షిణాఫ్రికాతో రెండో టెస్ట్

**గౌహతి,**
దక్షిణాఫ్రికాతో జరగనున్న రెండో టెస్టుకు ముందు టీమిండియాకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ మెడ నొప్పి కారణంగా ఈ మ్యాచ్‌కు దూరమయ్యాడు. దీంతో శుక్రవారం అతడిని జట్టు నుంచి విడుదల చేస్తున్నట్లు బీసీసీఐ ప్రకటించింది. గిల్ స్థానంలో వైస్ కెప్టెన్ రిషబ్ పంత్ జట్టుకు నాయకత్వం వహించనున్నాడు. రేపటి నుంచి గువాహటి వేదికగా ఈ టెస్టు ప్రారంభం కానుంది.
కొంతకాలంగా మెడ నొప్పితో ఇబ్బంది పడుతున్న గిల్, మెరుగైన వైద్యం కోసం ఇవాళ ఉదయం ముంబైకి వెళ్లాడు. అక్కడ స్పెషలిస్ట్‌ని సంప్రదించి, గాయంపై పూర్తిస్థాయిలో చికిత్స తీసుకోనున్నాడు. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో కేవలం మూడు బంతులు ఆడిన తర్వాత గిల్ రిటైర్డ్ హర్ట్‌గా వెనుదిరిగిన విషయం తెలిసిందే. ఆ మ్యాచ్‌లో భారత్ 30 పరుగుల తేడాతో ఓటమి పాలైంది.

గిల్ గైర్హాజరీతో భారత జట్టు కూర్పుపై ఆసక్తి నెలకొంది. ఇప్పటికే తుది జట్టులో ఎక్కువ మంది ఎడమచేతి వాటం బ్యాటర్లు ఉండటం జట్టుకు సమస్యగా మారింది. గిల్ స్థానంలో జట్టులోకి వచ్చే రేసులో ఉన్న సాయి సుదర్శన్, దేవదత్ పడిక్కల్ కూడా ఎడమచేతి వాటం ఆటగాళ్లే. ఈ నేపథ్యంలో సాయి సుదర్శన్‌కు ఓపెనర్‌గా అవకాశం దక్కవచ్చని భావిస్తున్నారుగిల్ ఆరోగ్యంపై రిస్క్ తీసుకోవాలనుకోవడం లేదని, అతని దీర్ఘకాలిక ఫిట్‌నెస్‌కే ప్రాధాన్యత ఇస్తామని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశారు. "గిల్ గాయం నుంచి కోలుకుంటున్నాడు. కానీ, మళ్లీ నొప్పి తిరగబెట్టదనే గ్యారెంటీ ఉంటేనే ఆడిస్తాం. మాకు బలమైన బెంచ్ ఉంది. గిల్ స్థానంలో వచ్చే ఆటగాడు కూడా రాణిస్తాడనే నమ్మకం ఉంది" అని ఆయన తెలిపారు.







## శిథిలావస్థకు చేరువలో
# జాతి గౌరవం

- రాళ్ల గుట్టల్లో స్వతంత్ర పోరాట శిలాఫలకం
- అధికారుల నిర్లక్ష్యానికి బలవుతున్న భారత సంవిధానం



**అచ్చంపేట** నాగర్ కర్నూల్ జిల్లా, అచ్చంపేట నియోజకవర్గంలో గొప్ప చారిత్రక గుర్తుగా నిలవాల్సిన జాతి గౌరవమైన భారత సంవిధాన శిలాఫలకం నేడు రాళ్ల గుట్టల్లో పడి శ్వాస కూడా తీసుకోలేని స్థితిలో, శిథిలావస్థకు చేరువలో ఉంది. ఇది కేవలం నిర్లక్ష్యం కాదు జాతి గౌరవానికి అవమానమని ప్రజలు మేధావులు, ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన 25 సంవత్సరాల తర్వాత నాటి స్వాతంత్ర్య పోరాటాన్ని భావితరాలకు స్ఫూర్తిగా నిలిపేందుకు అద్భుతమైన నిర్మాణ శైలిలో 1972 నుండి 73 సంవత్సర కాలంలో అచ్చంపేట పట్టణంలోని ఒకప్పటి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో అత్యంత సుందరంగా ఏర్పాటుచేశారు.. నేడు నిర్లక్ష్యపు నీడలో శిథిలావస్థకు చేరువలో ఉంది. ఆ శిలాఫలకాని చూసిన ప్రజానీకం స్వాతంత్ర పోరాటాన్ని, నాటి వారి త్యాగాలను గుర్తుకురాగా భారతీయులందరి గుండెలు దేశభక్తితో ఉప్పొంగిపోయేవి. నాడు గౌరవప్రదంగా, జాతీయవాదానికి ప్రతీకగా నిలిచిన ఆ శిలాఫలకం... ఇప్పుడు రాళ్ల గుట్టల్లో విసిరేసినట్టు పడి ఉంది. రాజ్యాంగ మూల విలువలు - స్వాతంత్ర్యం, ప్రజాస్వా మ్యం, సార్వభౌమిక ప్రజా స్వామ్యం, గణతంత్రం, భావ ప్రకటన, ధర్మం, వంటి అతి ప్రాముఖ్యమైన సందేశాలు చెక్కబడి ఉన్న ఈ జ్ఞాపి కపై, కొత్త నిర్మాణ పనుల పేరుతో పునాది రాళ్లతో బొంద పెడుతున్నారు. ఇంత విలువైన జాతీయ జ్ఞాపకాన్ని కాపాడాల్సిన సమయంలో, దానిని ఇలా వదిలేయడం ఎంతటి నిర్లక్ష్యమని పలువురు మండిపడుతున్నారు. స్వతంత్ర భారతానికి జ్ఞాపకంగా చెక్కిన ఈ శిలాఫలకం మీద ఉన్న పదాలు ఇప్పుడు చదవడానికి కూడా వీలులేని స్థితికి చేరువలో ఉన్నాయి. ఒక జాతి గౌరవం, ఒక దేశం చరిత్ర ను సూచించే చిహ్నం ఇలా రాళ్ల కింద చిక్కుకోవడం... అచ్చంపేట ప్రజలు, మేధావులు, జాతి ప్రేమి కు లు సహించలేకపోతున్నారు. ఇప్పటికైనా అధికారు లు ఈ శిలా ఫలకాన్ని రక్షించి చరిత్రను చెరిపేసే నిర్లక్ష్యాన్ని ఆపాలని కోరుతున్నారు.

## ఏకలవ్య మోడల్ విద్యార్థులకు
# సీఎం అభినందనలు

- జాతీయ స్పోర్ట్స్ మీట్‌లో తెలంగాణకు ఓవరాల్ చాంపియన్ షిప్
- ఈ పోటీలలో 230 పతకాలు సాధించిన తెలంగాణ స్టూడెంట్స్
- రేవంత్ రెడ్డితో విజేతల భేటి
- మరిన్నివిజయాలు సాధించాలన్న సీఎం

**హైదరాబాద్,** ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్ జాతీయ స్పోర్ట్స్ మీట్ 2025 లో ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను సాధించిన తెలంగాణ విద్యార్థులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందించారు. ఒడిశాలోని రూర్కెలాలో నవంబర్ 11 నుంచి 15 వరకు జరిగిన ఈఎంఆర్ఎస్ స్పోర్ట్స్ మీట్ 2025 లో అథ్లెటిక్స్, ఆర్చరీ, స్విమ్మింగ్, జిమ్నాస్టిక్స్, బాక్సింగ్, జూడో, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్, టైక్వాండో, యోగా, షూటింగ్, చెస్‌తో పాటు ఇతర ఈవెంట్లలో అన్ని రాష్ట్రాల కంటే అత్యధికంగా తెలంగాణ విద్యార్థులు రికార్డు స్థాయిలో 230 పతకాలు గెలిచి ఓవరాల్ చాంపియన్స్‌గా నిలిచారు.

#### క్రీడల్లో పాల్గొన్న 5,500 మంది విద్యార్థులు..

ఈ జాతీయ క్రీడల్లో తెలంగాణలోని ఏకలవ్య ఆదర్శ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలోని 23 పాఠశాలల నుంచి 580 విద్యార్థులు పాల్గొన్నారు. దేశ వ్యాప్తంగా 22 రాష్ట్రాల నుంచి 499 ఈఎంఆర్ఎస్ సంస్థలకు చెందిన 5,500 మంది విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొన్నారు. ఈ క్రీడల్లో నిర్వహించిన 22 ఈవెంట్లలో 15 వ్యక్తిగత ఈవెంట్లు, 7 జట్టు ఈవెంట్లు ఉన్నాయి. వాటిల్లో దాదాపు అన్ని విభాగాల్లో తెలంగాణ విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ క్రీడల్లో మొత్తంగా 230 పతకాలతో (88 బంగారు, 66 వెండి, 76 కాంస్య పతకాలు), 714 పాయింట్లు సాధించి ఓవరాల్ చాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకుని తెలంగాణ కీర్తిని జాతీయ స్థాయిలో చాటారు. వీటిల్లో టీమ్ ఈవెంట్స్, వ్యక్తిగత ఈవెంట్లలోనూ తెలంగాణ విద్యా ర్థులు సత్తా చాటి అన్ని రాష్ట్రాలకన్నా అగ్రభాగాన నిలిచారు.

#### క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి..

ఓవరాల్ చాంపియన్ షిప్ సాధించిన నేపథ్యంలో విద్యార్థులు శుక్రవారం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ముఖ్యమంత్రి విద్యార్థులను ప్రశంసిస్తూ, భవిష్యత్తులోనూ ఇదే క్రీడాస్ఫూర్తిని ప్రదర్శించాలని చెప్పారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



## నాస్తిక వాదనలు అర్థం లేనివి

### రాజమౌళికి అండగా నిలబడ్డ ఆర్జీవి



దిగ్గజ దర్శకుడు ఎస్.ఎస్. రాజమౌళి ఇటీవల తాను దేవుడిపై పెద్దగా నమ్మకం లేదని చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. గ్లోబ్ ట్రాటర్ సినిమా ఈవెంట్‌లో ఆయన చేసిన ఈ కామెంట్స్‌పై పలు హిందూ సంఘాలు, బీజేపీ నేతలు అభ్యంతరం వ్యక్తం చేస్తూ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ వివాదంపై తాజాగా దర్శకుడు రామ్ గోపాల్ వర్మ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. రాజమౌళికి మద్దతుగా నిలడడమే కాకుండా విమర్శకులకు గట్టి కౌంటర్ ఇచ్చాడు.

రాజమౌళిపై విషం కక్కుతున్న సోకాల్డ్ ధర్మ రక్షకులు తెలుసుకోవాల్సింది ఏంటంటే? భారతదేశంలో నాస్తికుడిగా ఉండటం నేరం కాదు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 25 దేవుడిని విశ్వసించకపోవడాన్ని కూడా రక్షిస్తుంది. అందుకే, మీరు దేవుడిని నమ్ముతున్నామని చెప్పే హక్కు మీకు ఎంత ఉందో, రాజమౌళికి కూడా తనకు దేవుడిపై నమ్మకం లేదని చెప్పే హక్కు అంతే ఉంది. అయితే రాజమౌళి దేవుడిని నమ్మకపోతే తన సినిమాల్లో దేవుడిని ఎందుకు చూపిస్తున్నాడు? అనేది మూర్ఖపు వాదన. ఆ లెక్కన, గ్యాంగ్‌స్టర్ సినిమా తీయాలంటే దర్శకుడు గ్యాంగ్‌స్టర్‌గా మారాలా? హారర్ సినిమా కోసం దెయ్యంగా మారాలా? అని ఆర్జీవీ విమర్శకులను ప్రశ్నించారు. నిజం చెప్పాలంటే? రాజమౌళి దేవుడిని నమ్మకపోయినా చాలా మంది దేవుడిని నమ్మేవారు కూడా తమ జీవితాల్లో చూడనంత విజయం, సంపద నాస్తికుడైన రాజమౌళికి ఇచ్చాడు. దీనిని బట్టి చూస్తే దేవుడు నాస్తికులనే ఎక్కువగా ప్రేమిస్తున్నాడేమో, లేదా దేవుడు అసలు జనాలను పట్టించుకోడేమో? లేదంటే ఎవరు నమ్ముతున్నారని లెక్కలు రాసుకునే నోట్‌ప్యాడ్ పట్టుకొని దేవుడు కూర్చోలేదేమో? అని ఆర్జీవీ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. రాజమౌళితో దేవుడికే సమస్య లేనప్పుడు, ఈ స్వయం ప్రకటిత ధర్మ రక్షకులైనవారు ఎందుకు బీపీ, అల్సర్ తెచ్చుకుంటున్నారు? నిజమైన సమస్య ఆయన నాస్తికత్వం కాదు. దేవుడిని నమ్మకుండానే ఆయన విజయం సాధించడమే అసలు సమస్య. ఎందుకంటే దేవుడిని పిచ్చిగా ప్రార్థించినా విజయం సాధించలేని వారిని ఇది భయపెడుతోంది అని ఆర్జీవీ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. విశ్వాసులు దేవుడిని రక్షించడం మానేయాలి. అది దేవుడిని అవమానించినట్లే. రాజమౌళి నాస్తికుడైనంత మాత్రాన దేవుడి శక్తి తగ్గదు. నమ్మకం ఆగిపోయిన వెంటనే విశ్వాసం కూలిపోతుందని భావించే వారి ఇన్ సెక్యూరిటీ మాత్రమే పెరుగుతుంది అని ఆర్జీవీ అన్నారు. చివరిగా.. దేవుడు బాగానే ఉన్నాడు. రాజమౌళి బాగానే ఉన్నాడు. వీరిద్దరినీ అర్థం చేసుకోలేని వారు మాత్రమే బాధపడుతున్నారు. రాజమౌళి తదుపరి చిత్రం 'వారణాసి' ద్వారా దేవుడు ఆయన బ్యాంకు బ్యాలెన్స్‌ను మరింత పెంచుతాడు. దేవుడి నమ్మకం పేరుతో అసూయ పడుతున్న వాళ్లు ఏడుస్తూ కూర్చోవడమే. జై హనుమాన్ అంటూ ఆర్జీవీ తన వ్యాఖ్యలను ముగించారు.



# కొత్త తరానికి కొత్త కథ..ప్రేమంటే..

ప్రమోషన్ మొదలైన నాటినుంచి 'ప్రేమంటే' సినిమాపై ఆడియన్స్‌లో ఓ పాజిటీవ్ వైబ్ క్రియేటైంది. దానికి తోడు లియోన్ జేమ్స్ పాటలు కూడా జనబాహుళ్యంగా బాగా వినిపిస్తున్నాయి. ఖర్చును వెనుకాడని నిర్మాతలు పుస్కూర్ రామ్మోహన్‌రావు, జాన్వీ నారంగ్ ఈ చిత్రానికి నిర్మించడం.. యువతరానికి ఆకట్టుకునే ప్రియదర్శి, ఆనంది ఇందులో జంటగా నటించడం సినిమాపై ఆడియన్స్‌లో ఆసక్తి పెరగడానికి కారణాలని చెప్పొచ్చు. ఎట్టకేలకు శుక్రవారం 'ప్రేమంటే' విడుదలైంది. అభిప్రాయాలు కలవక పెళ్లికి దూరంగా ఉంటున్న అమ్మాయి రమ్య(ఆనంది). సమస్యల కారణంగా పెళ్లి వద్దనుకుంటున్న అబ్బాయి మదన్మోహన్ అలియాస్ మది(ప్రియదర్శి). వీరిద్దరూ అనుకోకుండా ఓ పెళ్లిలో కలుస్తారు. వారి కలయిక ప్రేమగా, ఆ తర్వాత పెళ్లిగా పరిఢమిల్లుతుంది. తొలి నెల వారి వైవాహిక జీవితం సంతోషంగా సాగిపోతుంది. కానీ తర్వాత నుంచి కష్టాలు మొదలవుతాయి. బాధ్యతలు రమ్యను ఆఫీస్‌కు నడిపిస్తాయి. సమస్యలు మదిని వ్యాపారం వైపుకు తరలిస్తాయి. అసలు సమస్య ఇక్కడే వచ్చిపడుతుంది.

సీసీ కెమెరాలు, లాక్స్ సంబంధించిన బిజినెస్ మదిది. దీనికి సంబంధించిన వర్కంతా నైటే ఎక్కువ ఉంటుంది. దాంతో రమ్య ఆఫీస్ నుంచి ఇంటికి రావడం.. అదే టైమ్‌కి మది తన ఆఫీస్ వెళ్లిపోవడం.. ఈ కారణంగా వారి వైవాహిక జీవితం అసంతృప్తిగా తయారవుతుంది. ఇదిలావుంటే.. ఇంట్లో ఉన్న కొద్ది సమయంలో మది కదలికలు రమ్యకు అనుమానం కలిగిస్తాయి. తాను ఎవరితోనే రిలేషన్‌లో ఉన్నాడనే సందేహం రమ్యకు మొదలవుతుంది. అందుకు తగ్గట్టు సాక్ష్యాలు కూడా కనిపిస్తుంటాయి. దాంతో మదిని నిలదీస్తుంది రమ్య. ఇద్దరి మధ్య జరిగే గొడవలో అనుకోకుండా తన బిజినెస్‌కి సంబంధించిన రహస్యాన్ని బయటపెడతాడు మది. దాంతో




రమ్య షాక్. అసలు మది చేస్తున్న బిజినెస్ ఏంటి? రమ్య ఎందుకు షాకయ్యింది? ఆ తర్వాత వీరిద్దరి వైవాహిక జీవితం ఎలాంటి మలుపు తీసుకుంది? అసలు చివరికి ఏం జరిగింది? అనేది అసలు కథ.

ఈ సినిమా ఓ విధంగా హీరోయిన్ కథ. ఈ కథకు ప్రధానమైన సోల్ హీరోయిన్ పాత్రే. చెడ్డవాడైన భర్తతో కలిసి చెడ్డపనులు చేసే భార్యల కథలు విన్నాం. సకలగుణసంపన్నుడైన భర్త అడుగుజాడల్లో నడుస్తూ.. సుగుణవతిగా ఇంటిని చక్కబెట్టే భార్యల కథల్ని కూడా చూశాం. ఇందులో హీరోయిన్ కూడా ఓ విధంగా అలాంటి భార్యే. కాకపోతే ఇదోరకం. సాధారణంగా సమస్యల కారణంగా భర్త దొంగగా మారితే.. ఏ భార్యలైనా అతన్ని మార్చుకోడానికి ప్రయత్నిస్తారు. కానీ భార్య అలా కాదు. భర్త దొంగని తెలిసి.. భర్త సమస్యలను అర్థం చేసుకొని.. భర్తకు సాయంగా తాను కూడా దొంగలా మారుతుంది. ఓ విధంగా ఈ పాయింట్ నిజంగా కొత్తదే అనాలి. ఇందులో హీరోయిన్ వీక్నెస్ భర్తను అమితంగా ప్రేమించడమే. భర్త బలహీనతను కూడా ఇష్టపడటమే. నిజానికి అతడు చెడ్డవాడేం కాదు. తాను దొంగతనాలు కూడా యతికల్‌గా చేస్తాడు. అందుకే.. తాను కూడా భర్తతో కలిసి దొంగగా మారుతుంది. ఈ పాత్రలో ఆనంది నిజంగా అదరగొట్టిందనే చెప్పాలి. ఇందులో ఆనంది పోషించిన రమ్య పాత్ర జనాలకు పడితే.. సినిమా హిట్. పట్టకపోతే సినిమా ఫట్. ఈ విషయం దర్శకుడు నవనీత్ శ్రీరామ్ కొంతమేర సక్సెస్ అయ్యాడని చెప్పొచ్చు. ఓ వైపు గమ్మత్తైన ఈ కథను వినోదంగా ప్రజెంట్ చేస్తూనే.. మరోవైపు ఆ జంట మధ్య ఉండే పరస్పర ప్రేమానురాగాలను తెరపై చక్కగా ప్రజెంట్ చేశాడు దరశకుడు నవనీత్ శ్రీరామ్. ఆనంది, ప్రియదర్శి మధ్య వచ్చే సన్నివేశాలన్నీ సినిమా బావున్నాయి. సుమ, వెన్నెల కిశోర్ తమ పాత్రలను ఎప్పటిలాగే రక్తికట్టించారు. మిగతా నటీనటలంతా పరిధిమేర ఆకట్టుకున్నారు.సాంకేతికంగాదర్శకుడు రాసుకున్న కథ కొత్త ఉంది. కథనం కూడా ఆకట్టుకునేలా ఉంది.



# కెప్టెన్‌గా రిషబ్ పంత్

### రెండో టెస్ట్ నుంచి శుభమన్ గిల్ అవుట్

శుభ్‌మన్ గిల్ అధికారికంగా భారత్ %జం% దక్షిణాఫ్రికా రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. కోల్‌కతాలో జరిగిన మొదటి టెస్ట్ రెండో రోజున మెడ నొప్పి కారణంగా మైదానాన్ని వీడాడు. అతని నొప్పి చాలా ఎక్కువగా ఉండటంతో ఆసుపత్రికి తీసుకెళ్లాల్సి వచ్చింది. అతను రెండో ఇన్నింగ్స్‌లో కూడా బ్యాటింగ్ చేయలేకపోయాడు. గువాహటిలో జట్టుతో చేరిన గిల్ ఆడటంపై ముందే సందేహం ఉంది, కానీ ఇప్పుడు ఒక ప్రకటన విడుదల చేసి దీన్ని ధృవీకరించింది. అతని స్థానంలో రిషబ్ పంత్ కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు. తన ప్రకటనలో,"దక్షిణాఫ్రికాతో జరిగిన మొదటి టెస్ట్‌లో మెడ నొప్పికి గురైన టీమ్ ఇండియా కెప్టెన్ శుభ్‌మన్ గిల్, గువాహటిలో జరిగే రెండో టెస్ట్ నుంచి వైదొలిగాడు. గిల్ కోల్‌కతా టెస్ట్ రెండో రోజున మెడ నొప్పికి గురయ్యాడు. ఆట ముగిసిన తర్వాత పరీక్షల కోసం ఆసుపత్రికి తీసుకెళ్లారు. అతన్ని పరిశీలనలో ఉంచారు. మరుసటి రోజు డిశ్చార్జ్ చేశారు. అతను నవంబర్ 19, 2025న గువాహటికి వెళ్లాడు. దురదృష్టవశాత్తు, అతను రెండో టెస్ట్‌లో ఆడటానికి పూర్తిగా ఫిట్‌గా లేడు. తన గాయం గురించి మరింత పరీక్షల కోసం ముంబైకి వెళ్తాడు. గిల్ లేకపోవడంతో రిషబ్ పంత్ రెండో టెస్ట్‌లో జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరిస్తాడు." టైమ్స్ ఆఫ్ ఇండియా నివేదికల ప్రకారం.. శుభ్‌మన్ గిల్ ప్రస్తుతం ముంబైలో రెండు నుంచి మూడు రోజులు విశ్రాంతి తీసుకుని, ఆ తర్వాత ప్రఖ్యాత వైద్యులు డాక్టర్ దినషా పర్దివాలా నుంచి మెడ నొప్పికి సంబంధించి ప్రత్యేక సలహా తీసుకోనున్నాడు.కోల్‌కతాలో జరిగిన తొలి టెస్ట్ మ్యాచ్‌లోనే గిల్‌కు గాయమైంది.మ్యాచ్ రెండవ రోజున బ్యాటింగ్‌కు



వచ్చిన వెంటనే, కొన్ని బంతులు ఎదుర్కొన్న తర్వాత మెడలో తీవ్రమైన అసౌకర్యాన్ని అనుభవించాడు. ఫిజియో వచ్చి పరీక్షించిన తర్వాత, అతను రిటైర్డ్ హర్ట్‌గా మైదానం వీడాల్సి వచ్చింది. గాయం తీవ్రత దృష్ట్యా, అతన్ని వెంటనే ఆసుపత్రికి తరలించారు. ఆ మ్యాచ్‌లో అతను మళ్లీ ఆడలేదు. జట్టుతో కలిసి గువహాటి వచ్చినా, చివరకు రెండో టెస్ట్‌కు దూరమయ్యాడు.శుభ్‌మన్ గిల్ దూరమవడంతో అతని స్థానంలో వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ జట్టు కెప్టెన్సీని చేపట్టనున్నారు. అయితే ప్లేయింగ్ ఎలెవన్‌ను ఎంపిక చేయడంలో గౌతమ్ గంభీర్ నేతృత్వంలోని జట్టు మేనేజ్‌మెంట్‌కు కొన్ని ముఖ్యమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. శుభ్‌మన్ గిల్ నాలుగో స్థానంలో సాయి సుదర్శన్ లేదా నితీష్ కుమార్ రెడ్డిలలో ఒకరికి అవకాశం దక్కవచ్చు. అదనపు స్పిన్నర్ అక్షర్ పటేల్‌ను బెంచ్‌కే పరిమితం చేసే అవకాశం ఉంది. మ్యాచ్‌కు ముందు జరిగిన నెట్ ప్రాక్టీస్‌లో కేఎల్ రాహుల్, యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ మాత్రమే పాల్గొన్నారు.గిల్ తన ఫిట్‌నెస్‌ను నిరూపించుకుని టెస్ట్‌లో ఆడాలనుకున్నప్పటికీ, జట్టు యాజమాన్యం అతని భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ఎటువంటి రిస్క్ తీసుకోవడానికి సిద్ధంగా లేదు. దక్షిణాఫ్రికాతో భారత జట్టు నవంబర్ 29 నుంచి వన్డే సిరీస్ కూడా ఆడాల్సి ఉంది. అయితే గిల్ ప్రస్తుతం మెడ నొప్పితో బాధపడుతున్నందున, ఆ వన్డే సిరీస్‌లో అతను పాల్గొంటాడా లేదా అనే విషయంపై ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టత లేదు.

## మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్

రైజింగ్ స్టార్స్ ఆసియా కప్ 2025లో తొలి సెమీ-ఫైనల్ మ్యాచ్?లో బంగ్లాదేశ్ జట్టు బ్యాటింగ్ చూసి క్రికెట్ అభిమానులు ఆశ్చర్యపోయారు. 18 ఓవర్లు ముగిసేసరికి బంగ్లాదేశ్ స్కోరు 160 మార్కును కూడా దాటదేమో అనిపించింది. కానీ చివరి రెండు ఓవర్లలో బంగ్లా బ్యాట్స్‌మెన్ చూపించిన మెరుపు దాడితో ఆ లెక్కలన్నీ తారుమారు అయ్యాయి. కేవలం చివరి 12 బంతుల్లోనే 50 పరుగులు రాబట్టడంతో బంగ్లాదేశ్ %ఏ% జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 194 పరుగుల భారీ స్కోరు సాధించింది. ఈ అనూహ్య విధ్వంసానికి కారణం మెహరూబ్ హసన్ మెరుపు ఇన్నింగ్స్.సాధారణంగా టీ20 క్రికెట్‌లో 19వ ఓవర్ అత్యంత కీలకం. ఈ ఓవర్‌ను వేసిన భారత బౌలర్ నమన్ ధీర్ బంగ్లా బ్యాట్స్‌మెన్ మెహరూబ్ హసన్ చేతిలో దారుణంగా దెబ్బతిన్నాడు. ఈ ఓవర్‌ను మెహరూబ్ సిక్సర్‌తో ప్రారంభించాడు. ఆ తర్వాత మూడవ, నాల్గవ బంతుల్లో వరుసగా మరో రెండు సిక్సర్లు కొట్టాడు. ఐదో బంతిని ఫోర్ కొట్టిన మెహరూబ్, ఆఖరి బంతిని కూడా మళ్లీ సిక్సర్‌గా మలిచాడు. ఈ ఓవర్‌లో మొత్తం 28 పరుగులు వచ్చాయి. 19వ ఓవర్‌లో 28 పరుగులు వచ్చిన తర్వాత, చివరి ఓవర్‌లో కూడా బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ ఏమాత్రం తగ్గలేదు. చివరి ఓవర్ బౌలింగ్ చేసిన వైశాఖ్ విజయ్ కుమార్ కూడా భారీగా పరుగులు సమర్పించుకున్నాడు. ఈ ఓవర్‌లో మొత్తం 22 పరుగులు వచ్చాయి. యాసిర్ అలీ రెండు ఫోర్లు, ఒక సిక్సర్ కొట్టగా, చివరి బంతికి మెహరూబ్ హసన్ మళ్లీ సిక్సర్ కొట్టాడు. దీంతో 18 ఓవర్లలో 144 పరుగుల వద్ద ఉన్న బంగ్లాదేశ్ %ఏ% స్కోరు, చివరి రెండు ఓవర్లలో 50 పరుగులు రావడంతో 194 పరుగులకు చేరుకుంది. ఈ భారీ స్కోరు సాధించడంలో ఇద్దరు బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్లు ముఖ్యపాత్ర పోషించారు. ఓపెనర్ హబీబుర్ రెహమాన్ సోహన్ 46 బంతుల్లో 3 ఫోర్లు, 5 సిక్సర్ల సాయంతో అత్యధికంగా 65 పరుగులు చేసి ఇన్నింగ్స్‌కు స్థిరత్వం అందించాడు. చివరిలో బ్యాటింగ్‌కు వచ్చిన మెహరూబ్ హసన్ కేవలం 18 బంతుల్లోనే 6 సిక్సర్ల సాయంతో అజేయంగా 48 పరుగులు చేసి భారత బౌలర్లను చిత్తుచేశాడు. బంగ్లాదేశ్ బ్యాట్స్‌మెన్ల ధాటికి భారత బౌలర్లు చాలా ఖరీదైన ప్రదర్శన ఇచ్చారు. నమన్ ధీర్ 2 ఓవర్లలో 33 పరుగులు (ఎకానమీ 16.50), వైశాఖ్ విజయ్ కుమార్ 4 ఓవర్లలో 51 పరుగులు, రమన్‌దీప్ సింగ్ 2 ఓవర్లలో 29 పరుగులు సమర్పించుకున్నారు. గుర్జప్నీత్ సింగ్ 2 వికెట్లు తీసినప్పటికీ, అతను కూడా 9.75 ఎకానమీతో 4 ఓవర్లలో 39 పరుగులు ఇచ్చాడు.